

‘ఓ దునియాకే రఖ్‌వాలే.. సున్ దర్ద్‌భరే మేరే నాలే..’

కొండంత బాధను నింపుకొన్న పాట ఇది. పిచ్చివాడైన బైజూ వెర్రిగా గొంతు చించుకొని పాడుకున్న పాట.

హృదయానికి గాయమైన ఓ గాయకుడి మనోవేదనకు ఈ గీతం అద్దం పట్టాలని ‘బైజూ బావరా’ చిత్ర దర్శకుడు విజయ్ భట్ ఉద్దేశం.

ఈ గీతానికి సాహిత్యం సమకూర్చింది షకీల్ బదాయునీ. సంగీతం అందించింది నౌషాద్ అలీ.

సాహిత్యం, సంగీతం మనసును హత్తుకునేలా కుదిరాయి. రఫీ గొంతెత్తాడు.. ఆ పాట అజరామరమైంది.

తాన్‌సేన్‌తో తలపడిన బైజూ.. రఫీని పూనాడేమో అన్నారు కొందరు! లేదు లేదు ఆ బైజూనే మళ్లీ పుట్టాడని తీర్మానించుకున్నవారు ఎందరో!! ఆ పాట విన్నాక.. రఫీది గంధర్వాంశ అని కొనియాడనివాళ్లు లేరు. 1952 నాటి సంగతి ఇది.

అప్పటికే కేఎల్ సైగల్, గులామ్ ముస్తాఫా దురానీ లాంటి హేమాహేమీ గాయకులు బాలీవుడ్‌లో బాసింపట్టు వేసుకొని కూర్చున్నారు. నూనూగు మీసాలు రాకముందే.. సైగల్ కచేరీలో గొంతు సవరించుకున్నవాడు రఫీ! ఆ గళాన్నే నమ్ముకొని 1944లో ముంబయికి వచ్చాడు. తొలి రెండేండ్లు కోరస్‌కే పరిమితమయ్యాడు. తర్వాత రెండేండ్లు



అందమైన గీతాలు కొన్ని ఆలపించాడు. 1948 నుంచి రఫీ హవా మొదలైంది. ‘బైజూ బావరా’ తర్వాత అది కాస్తా రఫీ శకంగా రూపుదిద్దుకుంది.

గుండెకోతకు గురైన బైజూ ఆవేదనను ‘ఓ దునియాకే రఖ్‌వాలే..’ పాటలో సింబాలిక్‌గా చూపించడానికి దర్శకుడు ఓ ప్రయోగం చేశాడు. శివుడి విగ్రహం ముందు బైజూ తన మనోవేదనను గీతంగా నివేదిస్తాడు. ‘అబ్ తో నీర్ బహాలే’ అని ఎలుగెత్తి పాడతాడు. ఆ పంక్తుల దగ్గర శివుడి నేత్రాల నుంచి రక్తం ధారలుగా కారుతుంది. సినిమాటిక్ స్వేచ్ఛలో ఇలాంటి దృశ్యాలు కామన్! కానీ, రికార్డింగ్ సమయంలో రఫీ గళం నుంచి పాట రూపంలో అమృతం పల్లవించింది. ఆ పాట పాడే క్రమంలో రఫీ గొంతులోంచి రక్తమూ వచ్చింది. రికార్డింగ్ తర్వాత నౌషాద్ వెళ్లి రఫీని గట్టిగా గుండెకు హత్తుకున్నాడు. అదే సినిమాలో మరో పాట.. ‘తూ గంగా కీ మోజ్ మేఁ.. జమునా కా ధారా.. హో రహేగా మిలన్.. యే హమారా, తుమ్హారా’. ఇదీ సూపర్ హిట్. గంగాజమునల్లా కలిసిపోదామని హీరోహీరోయిన్లు పాడుకునే పాట అది. ఆ గీతం రఫీ–నౌషాద్ విషయంలో అక్షరాలా నిజమైంది. హిందీ చిత్రసీమ–రఫీ విషయంలో అయితే శిలాక్షరమైంది. దాదాపు మూడు దశాబ్దాలు.. అంటే ఆయన తుదిశ్వాస విడిచేవరకు.. హిందీ సినిమా పాటలు... రఫీ గొంతులో దాచుకున్న అమృతాన్ని ఆస్వాదిస్తూ అమరత్వాన్ని పొందాయి.

తరాలు దాటినా మర్చిపోలేనన్ని మధురమైన గీతాలు జాతికి అందించిన రఫీ బాల్యం నుంచే స్వరజ్ఞుడు. అవి

## విభజన తర్వాత

1944లో రఫీ ముంబయికి వచ్చేనాటికి అతని కుటుంబం లాహోర్‌లోనే ఉండేది. అప్పటికే రఫీకి వివాహమైంది. దేశ విభజన తర్వాత తన కుటుంబాన్ని ముంబయికి రప్పించుకున్నాడు. అయితే, అప్పుడు జరిగిన అల్లర్లలో రఫీ భార్య తన తల్లిదండ్రులను కోల్పోయిందట. దీంతో ఆమె పాకిస్థాన్‌లోనే ఉంటానని నిర్ణయించుకుంది. తర్వాత కొన్నాళ్లకు రఫీ బిల్కిస్ భానోను వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు ఏడుగురు సంతానం. అందులో నలుగురు కొడుకులు, ముగ్గురు కూతుళ్లు.

# వందేండ్లు వంద పాటలు

45 వేజీ తరువాయి...



22. మై జిందగీ — హమ్ దోనో
23. ఢల్ గయా దిన్ — హమ్‌జోలీ
24. దర్ద్ ఏ దిల్ — కర్జ్
25. హాయ్ రే హాయ్ — బహారోఁకే సప్నే
26. ఓ హసీనా — తీస్రీ మంజిల్
27. క్యా హువా తేరా — హమ్ కిసీసే కమ్ నహీ
28. తేరీ బిందియా రే — అభిమాన్
29. ఆజ్ కల్ తేరే — బ్రహ్మచారి
30. డఫ్లీ వాలే — సర్గమ్
31. ఓ హై జరా కఫా కఫా — శాగిర్ద్
32. తుఝే జీవన్ కీ డోర్ — అస్లీ–నక్లీ
33. బాగోఁమే బహార్ హై — ఆరాధన
34. కిత్‌నా ప్యారా వాదా — కార్వాన్
35. గున్ గునా రహా — ఆరాధన
36. తుమ్ఁసే అచ్చా కౌన్ — జాన్వర్
37. మస్త్ బహారోఁకా — ఫర్జ్
38. యే రేష్మీ జుల్ఫే — దో రాస్తే
39. ఛల్కాయేజామ్ — మేరే హమ్‌దమ్ మేరే దోస్త్
40. కౌన్ హే జో సప్‌నో — ఝుక్ గయా ఆస్మాన్
41. ని సుల్తానా రే.. — ప్యార్ కా మౌసమ్
42. సౌ సాల్ పహలే... — జబ్ ప్యార్ కిసీ సే హోతా హై
43. ఉడ్ జబ్ జబ్ — నయా దౌర్
44. చక్కే మై చెక్కా — బ్రహ్మచారి
45. హమ్ ఆప్ కీ — ప్యాసా
46. చుప్ గయే సారే — దో రాస్తే
47. జానేవాలోఁ జరా — దోస్త్
48. నైన్ లడ్ జయి.. — గంగా జమునా
49. చాహుంగా మై తుఝె — దోస్త్
50. చలో దిల్‌దార్ చలో — పాకీజా
51. అభీ నా జావో — హమ్ దోనో
52. అఖేలే అఖేలే — యాన్ ఈవినింగ్ ఇన్ పారిస్
53. దిల్ కే ఝురోఁఖే మై.. — బ్రహ్మచారి
54. పుకార్తా చలా — మేరే సనమ్
55. లే గయి దిల్ — లవ్ ఇన్ టోక్యో
56. ఎహసాన్ తేరా — జంగ్‌లీ
57. యే దునియా.. — హీర్ రాంఝా
58. ప్రేమ్ పత్ర్ పడ్‌కర్ — సంగమ్
59. ఇశారో ఇశారో మే — కాశ్మీర్ కీ కలీ
60. తుమ్‌నే కిసీ — రాజ్‌కుమార్